క్లుప్తంగా

అందుబాటులో ఖరీదైన ఇంజక్షన్

మధిర: గుండెపోటుకు గురైన వారికి ఇచ్చే ఖరీదైన ఇంజక్షన్ మధిర ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులో ఉందని సీనియర్ వైద్యులు అనిల్‌కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన చింతల నాగరాజుకు గురువారం గుండెనొప్పి రాగా కుటుంబీకులు తీసుకురావడంతో సకాలంలో ఇంజక్షన్ ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం ఆయనను ఖమ్మం ప్రధాన ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించినట్లు తెలిపారు.

పీఎస్‌బీ వాడకంపై అవగాహన

వైరా రూరల్: మండలంలోని గరికపాడు గ్రామ పంచాయతీలో పీఎస్‌బీ (ఫాస్ఫరస్ సాల్యూబలైజింగ్ బాక్టీరియా) వాడకంపై వ్యవసాయశాఖ అధికారులు గురువారం రైతులకు అవగాహన కల్పించారు. పీఎస్‌బీని పంట తొలిదశ ఉన్నప్పుడు వాడడం వలన భూమిలో నిల్వ ఉన్న వ్యర్థ భాస్వరం పంటకు ఉపయోగపడేలా చేసి భూసారం, పంట నాణ్యత దిగుబడి పెరిగేలా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బాబురావు, ఏఓ పవన్‌కుమార్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిరూరల్: గంగారం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ డీఈఈ ఎల్.రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంగారం ఫీడర్ పరిధిలోని గంగారం, కిష్టాపురం, పాకలగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాబా ఆలయాల్లో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల్లోని శ్రీసాయిబాబా ఆలయాల్లో గురువారం శ్రీ సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని సాయినిలయంలో వేముల నాగేశ్వరరావు, అయిలూరి కృష్ణారెడ్డి అన్నదానం చేశారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కొత్తూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులకు కొప్పుల కృష్ణారెడ్డి, సరస్వతీ దంపతులు అన్నదానం నిర్వహించారు. గొర్ల రామ్మోహన్‌రెడ్డి, మేకా సతీష్‌రెడ్డి, బొమ్మారెడ్డి కేశవరెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన కటికాల వీరస్వామికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు కంచం కోటేశ్వరరావు గురువారం అందజేశారు. రామారావు, వలమల రామారావు, శ్రీనివాసరావు, తిరుపతి రామకోటేశ్వరరావు, బండి కొండయ్య, తిరుపతి రమేష్‌బాబు, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ కాలంగి లలిత గురువారం శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపీ, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బందెల నాగార్జున్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సట్టు వెంకటేశ్వర్లు, వంగూరి రమేష్, కూరపాటి రాము, మారుతి నాగేశ్వరరావు, బత్తుల రాంబాబు, చల్లా వెంకటేష్, షేక్ చాంద్, సల్వాది లక్ష్మణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సేవ అలవర్చుకోవాలి

వైరా: విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ అలవర్చుకోవాలని లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ అన్నారు. లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ మాదినేని సునీత కుమార్తె మాదినేని నిఖిత(యంఎస్‌ఐర్లాండ్) జన్మదినాన్ని పురస్కరించుకుని వైరాకు చెందిన మహిళకు కుట్టుమిషన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసిన నిఖిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు చింతోజు నాగేశ్వరరావు, జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ సెక్రటరీ నంబూరి మధు, సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి, బుచ్చిరామారావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రమేష్, చక్రవర్తి, రామకృష్ణ, రాంబాబు, నవ్యశ్రీ, సుమనశ్రీ, హరిహరన్, లక్ష్మీప్రియ పాల్గొన్నారు.

ప్రణాళికాయుతంగా నిధులను ఖర్చుపెట్టాలి

కల్లూరు రూరల్: జీపీడీపీ నిధులను ప్రణాళిక ప్రకారం ఖర్చుపెట్టాలని డీఎల్పీ ప్రభాకర్‌రావు కోరారు. గురువారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీపీడీపీ నిధుల్లో 60శాతం తాగునీరు, పారిశుద్ధ్య పనులకు కేటాయించాలని, మిగిలిన 40శాతం గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రవికుమార్, ఎంపీఓ వీరస్వామి, జీపీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పండుగ వేళ పస్తులే..

పంచాయతీ కార్మికులకు వేతనాల ఇక్కట్లు

- రెండు నెలలుగా బకాయి
- సమస్య పరిష్కరించాలని వేడుకోలు



తాటిపూడి జీపీలో తాగునీటి పైపు లైనుకు మరమ్మతు చేస్తున్న కార్మికులు(ఫైల్)

వైరా రూరల్: పల్లె పాలన గాడిలో పడాలంటే పల్లె ప్రథమ పౌరుడి పాత్ర ఎంత కీలకమో.. అందుకు రెట్టింపు పంచాయతీ కార్మికుల పాత్ర ఉంటుంది. వారు చేసే పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తించకపోతే పల్లె అపరిశుభ్రతలో కొట్టుమిట్టులాడుతూ ప్రజలను అనారోగ్యాలకు గురిచేస్తాయి. ఇంతటి కీలకమైన విధులను నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందికి ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఆసరా కరువైంది. రెండు నెలల నుంచి పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబ పోషణ భారంగా మారి పండుగ వేళ పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పంచాయతీ నిధుల నుండే వచ్చే చాలీచాలని జీతాలు కూడా సకాలంలో అందని నేపథ్యంలో కార్మికులకు ఐదే ఏళ్ల నోట్లోకి వెళ్లడం కష్టతరంగా మారింది. దీంతో ప్రత్యామ్నాయం లేక అప్పులు తీసుకొచ్చి మరి బతుకు బండిని లాగాల్సిన దుస్థితి ఏర్పాడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ నిధుల నుండి..

మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా వివిధ విభాగాలలో ఆయా పనులకు సంబంధించి 68 మంది పంచాయతీ కార్మికులు పని చేస్తున్నారు. ప్రస్తుతం పంచాయతీల్లో నిధులు లేనందున కార్మికుల వేతనాలు భారంగా మారినట్లు తెలుస్తోంది. నిధులు ఉన్న పంచాయతీల్లో అరకొర వేతనాలు ఇస్తున్నప్పటికీ నిధులు లేని పంచాయతీల్లో వేతనాలు ప్రశ్నార్థకంగా మారాయని కార్మికులు తలలు పట్టుకుంటున్నారు.

అదనపు పని భారం..

కార్మికులు వారు నిర్వర్తించే పనులే కాకుండా పాలక వర్గాలు, అధికారులు ఇంటి పన్నుల వసూలు, నర్సరీ బ్యాగులు ఫిల్లింగ్‌తో పాటు తదితర పనులు అప్పగించి తమపై భారం మోపుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు తమతో పనులు చేయించుకోవడమే కాకుండా పనులలో జాప్యం జరిగితే వేతనాలలో కోతలు విధిస్తామని హెచ్చరిస్తున్నారని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

ప్రతీ నెల వేతనాలకు అడ్డంకులే..

ప్రతీ నెల అందించే వేతనాలు కూడా నెల మొదటి వారంలో బిల్లులు చేస్తే 20 రోజుల తర్వాత వేతనాలు అందుతున్నాయని ఈ వ్యవధిలో పలు రకాల ఆర్థిక ఇక్కట్లతో అప్పులు చేయాల్సిన పరిస్థితులు దాపురిస్తుండడం పారిపాటిగా మారిందని కార్మికులు వెల్లడిస్తున్నారు. పెండింగ్ వేతనాల కోసం అధికారులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికే నవంబర్, డిసెంబర్ వేతనాల అందనందున పండుగ వేళ పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని కార్మికులు వాపోతున్నారు.

వేతనాలు చెల్లించాలి..



రెండు నెలల నుండి పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో వేతనాలను తక్షణమే చెల్లించాలి. వేతనాలు సకాలంలో చెల్లించనందున ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికే పెండింగ్ వేతనాలు చెల్లించాలని అధికారులను కోరితే.. సాంకేతిక కారణాలని చెబుతూ దాటేస్తున్నారు. కార్మిక ఇక్కట్లను దృష్టిలో ఉంచుకోని తక్షణమే వేతనాలు విడుదల చేయాలి.

– కంభంపాటి మహేష్, జీపీ కార్మిక సంఘం మండల కార్యదర్శి

ప్రతీ నెల ఇక్కట్లే..



పంచాయతీ నిధుల నుంచి కార్మికులకు చెల్లించే వేతనాలకు ప్రతీ నెల అడ్డంకులు తలెత్తుతున్నాయి. పాలకవర్గం సభ్యులు ప్రతీ నెల మొదటి వారంలోనే చెక్కులు చేస్తున్నప్పటికీ.. 20 రోజుల తర్వాత జీతాలు వస్తున్నాయి. ప్రస్తుతం రెండు నెలల నుంచి వేతనాలు రానుందున పండుగ వేళ పస్తులు ఉండాల్సి వస్తుంది. ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

– ఆళ్ల శ్రీనివాసరావు, జీపీ కార్మిక సంఘం నియోజకవర్గ కోశాధికారి

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



చింతకాని: మాట్లాడుతున్న వైద్యాధికారి

ముదిగొండ/ చింతకాని/ తల్లాడ/ కల్లూరు రూరల్: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పలు మండలాల్లో గురువారం సమావేశాలు, ప్రచారం నిర్వహించారు. ముదిగొండలోఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గా , వైస్ ఎంపీపీ మంకెన దామెదర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సూర్యనారాయణ, ఏపీఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ మందరపు లక్ష్మి, వైద్యాధికారిణి అరుణాదేవి, చింతకానిలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి వెంకటేశ్వరరావు, సీహెచ్‌ఓ వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణారావు, రేచల్‌రాణి, పండరీబాయి, తల్లాడలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఆంజనేయులు, మండల వైద్యాధికారి రత్నమనోహర్, జెడ్పీటీసీ దిరిశాల ప్రమీల, కల్లూరు మండలంలోని కప్పల బంధం గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో సర్పంచ్ నందిగామ ప్రసాద్, ఉపసర్పంచ్ మందపాటి మాధవరెడి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

మధిర: ఆయుర్వేద వైద్యంతోనే దీర్ఘాయుష్షు ఉంటుందని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నాగవరప్పాడు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అనంతరం ఆయుర్వేద వైద్య విధానం పై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు.

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలో గురువారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కర శ్రీనివాసరెడ్డి, సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, ఏఎన్‌ఎం సుగుణ, ఫార్మాసిస్టు శ్రీనివాసరావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివేకానందుడు యువతకు ఆదర్శం



వైరా: వివేకానందుడికి నివాళులర్పిస్తున్న ఠాగూర్ విద్యాసంస్థల యాజమాన్యం



మధిర: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ధీరజ్ కుమార్



వేంసూరులో..

మధిర: వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని, సమాజం పట్ల బాధ్యత వహించాలని మధిర కోర్టు న్యాయమూర్తి డి.ధీరజ్ కుమార్ తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గురువారం మధిర బార్ అసోసియేషన్ హాల్లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, ఏపీపీ నాగలక్ష్మి, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు, కోట జ్ఞానేష్, సతీష్, బైరవభట్ల శ్రీనివాసరావు, నెల్లూరు రవికుమార్, గంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైరా: వైరాలో రవీంద్రనాధ్ ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పాఠశాల చైర్మన్ సంక్రాంతి సునీత, కరస్పాడెంట్ సంక్రాంతి రవికుమార్ వివేకానందుడి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ సంయోగిత, ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ లింగారావు, మజీద్ పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని బస్వాపురంలో గల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వివేకానందుడి చిత్ర పటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం సోమ్లా, డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కృష్ణారావు, మురళీధరరావు, సక్రాం, భాస్కర్, నాగేశ్వరరావు, నెహ్రు, అశోక్, రాంకిషన్ తదితరులు పాల్గొన్నారు.

వైరా రూరల్: మండలంలోని గొల్లపూడి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు వివేకనందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేదూరి రామారావు, ముత్తారపు డేవిడ్, షేక్. సైదా, జీవీ సూర్యప్రకాష్, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానందుని విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ ఎస్.రమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ పీవో మంజూర్ అహ్మద్, అధ్యాపకులు జి రామారావు, తిరుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కారేపల్లి: స్థానిక జూనియర్ కళాశాలలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మీటకోటి సింహచలం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు జి.జయప్రకాష్, ఏ. మోహన్, అధ్యాపకులు దుర్గాప్రసాద్, పార్థసారథి, లక్ష్మీనారాయణ, రాంబాబు, విజేందర్, బాబురావు, యాకయ్య, వనిత, కవిత, కృష్ణవేణి, రజిని, పాషా, సుధీర్, సతీష్, పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ ఎక్కువ కాలం నిలవదు'

మధిర: బీఆర్‌ఎస్ పార్టీతో ఇక భవిష్యత్ ఎన్నికల్లో వీఆర్‌ఎస్ తీసుకుంటుందని బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. అబద్ధాల పునాదులపై ఏర్పాటుచేసిన పార్టీ ఎక్కువ కాలం నిలవదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, నాయకులు కోనా నరసింహారావు, కాసిన నాగభూషణం, బియ్యవరపు రామకృష్ణ, పెరుమాళ్లపల్లి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

మధిర: బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వాసిరెడ్డి బోసు(70) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం బయటకు వెళ్లి తిరిగి ఇంటికిరాలేదు. కుటుంబ సభ్యులు వెతుకుతుండగా గ్రామ సమీపంలోని పొలంలో ఉన్న బావిలో బోసు మృతదేహం కనిపించింది. సంఘటనా స్థలాన్ని మధిర రూరల్ ఎస్సై నరేష్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలి

ఎర్రుపాలెం: ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌లు కోరారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మమునూరు, చొప్పకట్లపాలెం గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసా సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, పార్టీ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

కల్లూరు రూరల్: ఈనెల 18న ఖమ్మంలో ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం చేయాలని కోరుతూ కల్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఇస్మాయిల్, నాయకులు కె.ప్రసాద్, సీహెచ్.కిరణ్, అజ్మీర్ జమలయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రియల్ ఎస్టేట్' క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కల్లూరు: రియల్ ఎస్టేట్ అసోసియేషన్ మండల శాఖ ఆధ్వర్యాన రూపొందించిన క్యాలెండర్లను గురువారం ఆవిష్కరించారు. మండలంలోని కొత్త నారాయణపురంలోఈ క్యాలెండర్లను అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు, మండల అధ్యక్షుడు ఉయ్యూరు రఘుపతిరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. వెంచర్లు చేసేటప్పుడు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వర్కింగ్ ప్రెసిడెంట్ కె.జనార్ధన్‌రావు, ఉపాధ్యక్షుడు అల్లిక సంతోష్‌తో పాటు పటాన్ జాని, పాశం నరేష్, ఖమ్మంపాటి ప్రభాస్, వలసాల నాగేందర్, కాటినేని శ్రీనివాసరావు, పోలోజు గోపాచారి, సరాబు వెంకటేశ్వరరావు, ఎస్‌కే.మదార్, బయ్యారపు నరేందర్, పరిగడపు రాము, భూక్యా శ్రీనివాసరావు, రామవరపు ప్రసాద్ పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా కొలతలు

కొణిజర్ల: జీపీల్లో ఉపాధి హామీ పనులను కార్యదర్శులు తూతూమంత్రం కొలతలతో సరిపుచ్చారని సామాజిక తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. 2019 అక్టోబర్ నుంచి 2022 మార్చి వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనులపై మండలంలోని 27 పంచాయతీల్లో సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఇటీవల తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం ఏర్పాటుచేయగా ఎంపీపీ గోసు మధు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన కొలతల్లో తేడాలు, జాబ్ కార్డులు అప్‌డేట్ తదితర అంశాల్లో తప్పులు దొర్లాయని సభ్యులు తెలిపారు. డీఆర్డీఏ ఏపీడీ డి.శిరీష, ఎంపీడీఓ ఆర్.రమాదేవి, జెడ్పీటీసీ పోట్ల కవిత, ఎంపీఓ పి.ప్రభాకర్‌రెడ్డితో పాటు పి.రమణశేఖర్, కె.రమేష్‌బాబు, అమ్మాజాన్, ఎన్.వెంకన్న, బి.రమేష్, సునీల్‌రాజ్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిరసన

సత్తుపల్లిటౌన్: ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లుపై రోగి బంధువులు దాడి చేయటాన్ని నిరసిస్తూ స్థానిక ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వాస్పత్రి ఎదుట నల్ల రిబ్బన్లు ధరించి వైద్యులు, సిబ్బంది నిరసన చేపట్టారు. వైద్యులు భాస్కర్‌నాయక్, విజయలక్ష్మి, శివకృష్ణ, కిరణ్, స్రవంతి, వినీస్‌కృష్ణ, ప్రేమలత, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఫార్మసిస్టు సతీష్, డయాలసిస్ ఇన్‌చార్జ్ వినోద్, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేయూత..

సత్తుపల్లిరూరల్: మండలంలోని నారాయణపురానికి చెందిన ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి కుమార్తె ఆశ్రేషారెడ్డి చిన్న వయస్సులో దాతృత్వం చాటారు. ఆమె చదువుకుంటూనే పార్ట్ టైంగా చేసిన ఉద్యోగంతో వచ్చిన వేతనాన్ని జమ చేస్తుండగా రూ.42వేలకు చేరాయి. వీటిని గ్రామంలోని పలువురి వైద్య ఖర్చుల కోసం గురువారం అందజేయగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తల్లాడ: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన అక్కా తమ్ముడి చదువుల కోసం పోలీసులు గురువారం ఆర్థిక సాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలం మల్లవరం గ్రామానికి చెందిన కుప్పాల వీరరాఘవయ్య రెండేళ్ల క్రితం మృతి చెందగా పదిరోజుల క్రితం అతని భార్య వెంకటనరసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా అనాథాలైన కుమార్తె కీర్తి శరణ్య, కుమారుడు పవన్‌కుమార్‌కు గ్రామానికి చెందిన పోలీసు కానిస్టేబుళ్లు రూ.50 వేలు వితరణగా అందజేశారు.

గోదా కల్యాణానికి ఏర్పాట్లు



పసుపు దంచుతున్న భక్తులు

వైరా : పట్టణంలోని శ్రీ కోదండరామాలయంలో ధనుర్మాస పూజలు వైభవంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం శ్రీ గోదా రంగనాథస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు ఆరుట్ల సతీష్‌కుమారాచార్యులు తెలిపారు. కాగా, కల్యాణ వేడుకల్లో భాగంగా గురువారం పసుపు దంచే కార్యక్రమాన్ని మహిళా భక్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మిట్టపల్లి శ్రీనివాసరావు, వనజ, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం..

సత్తుపల్లిటౌన్: ఎంతోకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలకు ఉపక్రమించకపోతే విశ్రాంత ఉద్యోగులు ఉద్యమాలకు పూనుకోవాల్సి వస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు వనమారెడ్డి చెంచిరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక జవహర్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘ బాధ్యులు ఎఎస్.ప్రకాశరావు, బద్రుద్దీన్, బోడేపూడి బాబు, బి.మధుసూదన్‌రాజు, రామిశెట్టి సుబ్బారావు, కె.వెంకటాచార్యులు, కమలకుమారి, వాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి

సంక్రాంతి సంబురాలు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో గురువారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు వేషధారణలో అలరించారు. విద్యార్థులపై బోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. పాఠశాలల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో..



సత్తుపల్లి: కేపీఆర్ గౌతమ్ స్కూల్‌లో చిన్నారులపై బోగిపండ్లు పోస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య



మధిర: మిలీనియం పాఠశాలలో..



ముదిగొండ: సెయింట్ ఆన్స్ పాఠశాలలో..



తల్లాడ: బాలభారతి విద్యాలయంలో బొమ్మల కొలువు..



కొణిజర్ల: పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో..



కల్లూరు: ప్రతిభా విద్యాలయంలో..



కల్లూరు రూరల్: ఎర్రబంజర్ స్కూల్‌లో..



సత్తుపల్లిరూరల్: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



వేంసూరు: బహుమతుల ప్రదానం..